ఉదయగిరి అభివృద్ధే లక్ష్యం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

జలదంకి: ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గోపన్నపాళెం, అన్నవరం, కొత్తపాళెం, జలదంకి, సోమవరప్పాడు, కమ్మవారిపాళెం, బ్రాహ్మణక్రాక పంచాయతీల్లో మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి బుధవారం ఆయన విజయసంకల్పయాత్ర నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూలు చల్లుతూ నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సోమశిల, వెలుగొండ ప్రాజెక్టుల జలాలను తీసుకొచ్చి మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. సోమశిల హైలెవల్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయించడంతో పాటు కావలి కాలువ ద్వారా జలదంకి మండలంలోని చివరి ఆయకట్టుకు సాగు నీరు అందేలా కృషి చేస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిందన్నారు. గ్రామసచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్‌క్లినిక్‌ల ఏర్పాటు ద్వారా పల్లెల ప్రగతికి చర్యలు చేపట్టారని వివరించారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ నాడు–నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు, ఆస్పత్రుల రూపురేఖలను మార్చారని తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేశారన్నారు. ఐదేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు కళ్ల ముందు కనిపిస్తున్నా టీడీపీ నాయకులు కళ్లు లేని కబోధుల్లా అభివృద్ధి జరగలేదంటూ దుష్ప్రచారం సాగిస్తున్నారని మండిపడ్డారు. అందుకే ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్లినా వైఎస్సార్‌సీపీని ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని టీడీపీ ఎన్నారైను నమ్ముకుందన్నారు. ఆయన డబ్బులను వెదజల్లి గెలవాలని చూస్తున్నారన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో టీడీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాను గుర్తుపై ఓటేసి ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గండు కృష్ణారెడ్డి, చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, బిజ్జం ఉదయభాస్కర్‌రెడ్డి, జ్యోతి రామచంద్ర, గుమ్మడి రమేష్, దామెర్ల దేవదాస్, ఆలూరు నరసారెడ్డి, సంగన శ్రీరాములు, గండు రఘురామిరెడ్డి, ఎరుదూరి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అన్నవరంలో ప్రచారం నిర్వహిస్తున్న రాజగోపాల్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీలో 20 కుటుంబాల చేరిక

జలదంకి: అన్నవరం పంచాయతీ పరిధిలోని దాసరిఅగ్రహారానికి చెందిన 20 కుటుంబాల టీడీపీ మద్దతుదారులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పాలవల్లి మాల కొండారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు రావి ప్రసాద్ నాయుడు, గుమ్మడి రమేష్, దామెర్ల దేవదాస్, ఆలూరు నరసారెడ్డి పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో రాజగోపాల్‌రెడ్డి

టీడీపీ కూటమికి భారీ షాక్

- వైఎస్సార్‌సీపీలో చేరిన బీజేపీ మండల నాయకుడు కత్తుల



కిరణ్‌నాయుడును పార్టీలోకి ఆహ్వానిస్తున్న మన్నెమాల సుకుమార్‌రెడ్డి

అల్లూరు: మండలంలో టీడీపీ కూటమికి భారీ షాక్ తగిలింది. మండల బీజేపీ నాయకుడు కత్తుల కిరణ్ నాయుడు ఆ పార్టీని వీడి బుధవారం వైఎస్సార్‌సీపీలో చేశారు. కావలి నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై ఆందోళన చెంది...ఈ దుష్పరిణామాలు ప్రజలను ప్రమాదకర పరిస్థితుల్లోకి తీసుకెళ్లే ప్రమాదం ఉందనే నిశ్చితాభిప్రాయానికి ఆయన వచ్చారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలోనే కావలి నియోజకవర్గం ప్రశాంతంగా ఉంటుందని భావించి వైఎస్సార్‌సీపీలో చేరి ప్రజలకు మంచి పనులు చేయాలని నిర్ణయించుకున్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నెమాల సుకుమార్‌రెడ్డితో చర్చించి ఆయన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మంచి నిర్ణయం తీసుకున్న కిరణ్‌నాయుడును మన్నెమాల అభినందించి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు.



పార్టీలో చేరిన యువతతో ఎమ్మెల్యే రామిరెడ్డి

30 ముస్లిం కుటుంబాల చేరిక

కావలి: పట్టణంలోని 3వ వార్డుకు చెందిన 30 ముస్లిం కుటుంబాలు టీడీపీని వీడి బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు మధు ఆధ్వర్యంలో పార్టీ చేరిన వారికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అబ్దుల్ రహీం, ఖలీల్‌ఖాన్, బషీర్, రాహుల్, లక్ష్మణ, వసీం, సోయబ్, నూరు, సుభాని, రాహుల్, ఆరీఫ్, సలీం, సల్మాన్, అల్తాఫ్, జిలు, రెహమాన్, సల్మాన్, సూరజ్, తదితరులు ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఆకర్షితులమై పార్టీలోకి చేరామని వారు తెలిపారు. కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని మరోమారు గెలిపించుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.



టీడీపీ కార్యకర్తల చేరిక

ఉదయగిరి: మండలంలోని జీ చెరువుపల్లికి చెందిన పదిమంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ నాయకుడు మూలె వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు,. పార్టీలో చేరిన వారిలో నీరుకట్టు శివ, మంచాల కృష్ణ, శ్రీను,రవి, కిషోర్, నాగార్జున, నాగాంజనేయులు, తదితరులు ఉన్నారు.

రైతుబజార్‌పై రాజకీయం



కావలి రైతుబజార్

- దుకాణాల తరలింపు పేరుతో టీడీపీ అసత్య ప్రచారం
- వ్యాపారులను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా వాట్సప్‌లో తప్పుడు పోస్టులు

కావలి: కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఓటమి భయంతో రోజుకో తప్పుడు ప్రచారంతో జనాలను మభ్యపెట్టేందుకు విఫలయత్నం చేస్తున్నాడు. నకిలీ విలేకరులు, నేరచరిత్ర కలిగిన వారితో సోషల్ మీడియా బృందాన్ని ఏర్పాటు చేసుకుని వాట్సప్‌లో తప్పుడు వార్తలు వైరల్ చేయిస్తున్నాడు. తాజాగా కావలి రైతుబజార్‌ను ముసునూరుకు తరలించే కుట్ర జరుగుతోందంటూ అసత్య ప్రచారం ప్రారంభించాడు. మళ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటేస్తే రైతుబజార్‌ను తరలించేస్తారంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వ్యాపారులను భయపెట్టేందుకు యత్నిస్తున్నాడు. వాస్తవానికి కావలి రైతుబజార్‌లో మొత్తం 105 దుకాణాలు ఉన్నాయి. ప్రతి నెలా ఒక్కో దుకాణం నుంచి రూ.2,500 వంతున మార్కెటింగ్ శాఖ అధికారులు అద్దె వసూలు చేస్తున్నారు. ఈ దుకాణాలతో పాటు రైతు బజారులోని ఖాళీ స్థలంలో మరో 20 మంది రైతులు తాము పండించిన కూరగాయలు విక్రయించుకునేందుకు అవకాశం కల్పించారు. రొటేషన్ పద్ధతిలో రైతులకు ఖాళీ స్థలంలో కూరగాయలు విక్రయించుకునేలా వెసులుబాటు ఉంది. ఇందుకోసం రైతులు పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. పట్టణ నడిబొడ్డున రైతుబజార్ ఉండడంతో పట్టణ ప్రజలకు, వినియోగదారులకు సౌకర్యంగా ఉంది. కాగా కూరగాయలు లోడింగ్, అన్‌లోడింగ్ సమయంలో, ఇతర ప్రాంతాల నుంచి తెప్పించిన సరుకును నిల్వ చేసుకునేందుకు రైతుబజార్‌లోని వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకోసం ప్రత్యామ్నాయం చూపాలని వ్యాపారులు గతంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి విజ్ఞప్తి చేయగా ముసునూరు వద్ద కూరగాయలను స్టాక్ చేసుకునేందుకు ఏర్పాట్లు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి ఇంకా ఎటువంటి కార్యాచరణ ప్రారంభం కాలేదు. ఇదంతా కూడా ఆరేడు నెలలకు ముందుగా జరిగింది. దీన్ని ఆసరాగా చేసుకుని టీడీపీ నాయకులు రైతుబజార్‌ను తరలించేస్తారంటూ కొత్తగా ప్రచారం ప్రారంభించారు. వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టడంతో పాటు రైతుబజారులోని వ్యాపారులను కలిసి తప్పుడు ప్రచారాన్ని వ్యాపింపజేస్తున్నారు.

మండిపడుతున్న వ్యాపారులు

టీడీపీ తప్పుడు ప్రచారంపై రైతుబజార్‌లోని వ్యాపారులు మండిపడుతున్నారు. రైతుబజార్ తరలింపు పేరుతో దానిపై ఆధారపడిన రైతులు, చిరువ్యాపారులు, పట్టణ ప్రజలు, వినియోగదారులను గందరగోళానికి గురిచేసేలా అసత్య ప్రచారం చేయడం సరికాదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుబజార్‌లో వ్యాపారాలు చేసుకునే చిరువ్యాపారులంతా చిన్నచిన్న మొత్తాలు అప్పుగా తీసుకుని కూరగాయలు తెచ్చి విక్రయించుకుంటుంటారని, టీడీపీ చేస్తున్న రైతుబజార్ తరలింపు ప్రచారంతో అప్పులు ఇచ్చిన వాళ్లు వెంటనే చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని వాపోతున్నారు. ఓట్ల కోసం తమ బతుకులతో ఆడుకోవడం మంచిది కాదంటూ టీడీపీని దుమ్మెత్తిపోస్తున్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీని త్వరగా పూర్తి చేయండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్

సీతారామపురం: ఓటరుస్లిప్పుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్ బీఎల్వోలకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్వోలతో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది వచ్చే సమయానికి పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, నీడ, తదితర వసతులు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సెక్టార్ అధికారులు మస్తాన్‌వలి, శ్రీనివాసులురెడ్డి, చెన్నారెడ్డి, తహసీల్దార్ వెంకట కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దారిని ఆక్రమించి ప్రహరీ నిర్మాణంపై ఫిర్యాదు

సీతారామపురం: మండలంలోని సంజీవరెడ్డినగర్‌లో అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిని గ్రామానికి చెందిన బండారు రమణమ్మ అనే మహిళ దౌర్జన్యంగా ఆక్రమించి ప్రహరీ నిర్మించడంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్తమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త మహాలక్ష్మి తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ప్రహరీ నిర్మాణంతో కేంద్రానికి వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు తీవ్రఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉన్నందున పనులు వెంటనే ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన మండలాధికారులు సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు అశ్విని పాల్గొన్నారు.



అధికారులకు ఫిర్యాదు చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

క్లుప్తంగా

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

కలిగిరి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మెట్టుకూరు శిరీష అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఇటీవల ఎంపీపీ వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరారు. వెలగపాడు, నాగసముద్రం ఎంపీటీసీ సభ్యులు గాలి రమణయ్య, చీమల రాగయ్య సైతం టీడీపీలో చేరారు. ఆ ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. మిగిలిన 9 మంది ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరయ్యారు. 23 మంది సర్పంచ్‌లకు గానూ ఐదుగురు మాత్రమే హాజరయ్యారు. దీంతో కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు తెలిపారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

వరికుంటపాడు: మండలంలో ఉపాధి పనులకు హాజరయ్యే రోజువారీ కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీఓ తోట వెంకటకృష్ణకుమారి ఉపాధి సిబ్బందికి సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి సిబ్బందితో బుధవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతి కూలీకి ఉపాధి పని కల్పించాలన్నారు. వేసవి దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కూలీలకు గిట్టుబాటు కూలి అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ ఆజాద్‌ఖాన్ ఈసీ, టీఏ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

వాహనాల రాకపోకలకు అంతరాయం



సీతారామపురం: మండలంలో బుధవారం వేకువజామున ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షానికి సీతారామపురం–ఉదయగిరి మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సంజీవరెడ్డినగర్ నుంచి పోలంగారిపల్లి వరకు హైవే నిర్మాణ పనుల్లో భాగంగా అక్కడక్కడ బ్రిడ్జిలు, కల్వర్టులు నిర్మిస్తున్నారు. వర్షం కారణంగా మార్గం మధ్యలో రెండుచోట్ల డైవర్షన్ మట్టిరోడ్డులో టిప్పర్లు కూరుకుపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర అవస్థ పడ్డారు. చివరకు హైవే నిర్మాణ పనులు చేస్తున్న వారు ప్రొక్లెయిన్లతో టిప్పర్లను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ఉదయగిరిలో భారీ వర్షం



వింజమూరులో తడిసిన మొక్కజొన్న గింజలను చూపుతున్న రైతులు

ఉదయగిరి/వరికుంటపాడు: ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు, దుత్తలూరు, సీతారామపురం, వింజమూరు, కలిగిరి మండలాల్లో మంగళవారం రాత్రి నుంచి వేకువజాము వరకు భారీ వర్షం కురిసింది. ఉదయగిరి వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని ఉదయగిరిలో 79.6, వరికుంటపాడు 90, సీతారామపురం 74.2, దుత్తలూరు 102.0 మి.మీ వర్షపాతం నమోదైంది. వర్షానికి వాగులు, వంకలు జలకళను సంతరించుకున్నాయి. దుత్తలూరు, వింజమూరు మండలాల్లోని కొన్ని చెరువుల్లో నీరు చేరింది. గండిపాళెం జలాశయంలో సుమారు రెండు అడుగుల మేర వర్షపు నీరు చేరింది. ఉరుములు, మెరుపులు, గాలులతో కూడిన వర్షంతో కొన్నిచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. వింజమూరులో మొక్కజొన్న, అరటి తోటలకు స్వల్ప నష్టం చేకూరింది. ఆరుబయట ఎండబోసిన మొక్కజొన్న విత్తనాలు తడిసిపోవడంతో కొంతమంది రైతులకు నష్టం వాటిల్లింది. వరికుంటపాడు మండలం కొండ్రాజుపల్లిలో సుమారు 40 ఎకరాల్లోని మినుము పంటకు నష్టం వాటిల్లింది. దెబ్బతిన్న మినుము పంటను ఏఓ రవికుమార్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఉదయగిరి మండలం వీరారెడ్డిపల్లెలో ఐదెకరాల్లోని వరిపంట పూర్తిగా నేలకొరిగింది.అక్కడక్కడా బట్టీలోని ఇటుకలు తడిసిపోయి దెబ్బతిన్నాయి. గత నెల రోజులుగా తీవ్ర ఎండవేడిమితో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ తరుణంలో కురిసిన భారీ వర్షంతో వాతావరణం చల్లగా మారడంతో కాస్తా ఉపశమనం పొందారు.



చాకలికొండ చెరువులో చేరిన వర్షపునీరు



వరికుంటపాడు: దెబ్బతిన్న మినుము పంటను పరిశీలిస్తున్న ఏఓ



ఉదయగిరి: వర్షానికి నేల వాలిన వరిపంట

అభివృద్ధి ప్రదాతలకు పట్టం కట్టండి



వరికుంటపాడు: ప్రచారం చేస్తున్న మేకపాటి నిహారికరెడ్డి



ఉదయగిరిలో..



ఉదయగిరి మండలం గండిపాళెంలో



సీతారామపురం మండలం బసినేనిపల్లిలో..

ఉదయగిరి: ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అభివృద్ధి ప్రదాతలకు పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. బుధవారం వారు వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. గండిపాళెంలో మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య పార్టీ కార్యకర్తలతో కలిసి నమూనా ఈవీఎం ప్యాడ్‌ను చూపుతూ ప్రచారం నిర్వహించారు. ఉదయగిరి అభివృద్ధికి నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ నాయకులు బాషా, తిరుపతి, శ్రీనివాసులు, బీ వెంకటేశ్వర్లు, రియాజ్, జానీ, జీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా ఉదయగిరిలోని షబ్బీర్‌కాలనీ, దేవలాలగడ్డ, తుఫాన్‌నగర్ ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు గడియాల్చి యస్దాని, ఉపసర్పంచ్ ముర్తుజాహుస్సేన్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు.

టీడీపీ బూటకపు హామీలను నమ్మొద్దు

సీతారామపురం: టీడీపీ బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి ఓటర్లకు సూచించారు. మండలంలోని బసినేనిపల్లి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఫ్యాను గుర్తుపై ఓటేసి నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు రాజకీయ జీవితమంతా కుట్రలు, కుతంత్రాలే అన్నారు. పద్నాలుగేళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసినా ఆయనకే భరోసా లేదని, ఇక ప్రజలకు ఎక్కడ భరోసా కల్పిస్తారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి ప్రజల వద్దకే పాలన సాగించారన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం జగనన్నను మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, జేసీఎస్ కన్వీనరు మాబయ్య, బసినేనిపల్లి సర్పంచ్ పల్లె విజయమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు కాశిరెడ్డి, ఏసురత్నం, లోకేష్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- గుండుపల్లిలో పంచాయతీ పరిధిలోని దళిత, గిరిజన కాలనీల్లో మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు చప్పిడి తిరుపతిరెడ్డి డమ్మీ ఈవీఎంతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నమూనా ఈవీఎం ప్యాడ్‌పై ఫ్యాన్ గుర్తును చూపుతూ నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు సోడా జనార్ధన్‌రెడ్డి, కాటసాని దుగ్గిరెడ్డి, కప్పా ప్రదీప్‌రాజు, మాచిరాజు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మా మామయ్యను ఆశీర్వదించి గెలిపించండి

వరికుంటపాడు: ఈ నెల 13 జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మా మామయ్య మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోడలు మేకపాటి నిహారికరెడ్డి కోరారు. బుధవారం ఆమె వరికుంటపాడు పంచాయతీ పరిధిలోని ఆంద్రావారిపల్లె, కనియంపాడు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉదయగిరి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలంటే నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, సొసైటీ అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, నాయకులు ఆంద్రా లక్ష్మీరెడ్డి, కండ్లగుంట శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రామిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నారాయణ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

కలిగిరి: కృష్ణారెడ్డిపాళెం పంచాయతీ పరిధిలోని చంద్రారెడ్డిపాళెం, జువ్విగుంటపాళెం, బీసీకాలనీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ నలతాటి మహాలక్ష్మమ్మ, స్థానిక నాయకులు పూసపాటి సుబ్బారెడ్డి, రావుల లక్ష్మీనారాయణరెడ్డి, చాగంటి నరసింహారెడ్డి, మార్లెళ్ల తిరుపాలురెడ్డి, గుండపరెడ్డి రఘురామిరెడ్డి, చాగంటి జయరామిరెడ్డి, చుండి మనోహర్‌రెడ్డి, చుండి వెంగళరెడ్డి, మబ్బు శ్రీనివాసులు, నలతాటి యాదగిరి, చాగంటి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సీతారామపురం మండలం గుండుపల్లిలో..



కలిగిరి మండలం కృష్ణారెడ్డిపాళెంలో..

క్లుప్తంగా

నేడు చేజర్లలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రచారం

చేజర్ల : ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం చేజర్ల మండలంలో ఎన్నికల ప్రచారం చేస్తారని ఆయన కార్యాలయ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం మండలంలోని కాకివాయి, కండాపురం, చిత్తలూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారని, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

ధైర్యంగా ఓటు వేయండి

చేజర్ల : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చేజర్ల ఎస్సై ప్రభాకర్ అన్నారు. మండలంలోని ఆదూరుపల్లి, నెర్నూరు, కొల్లపనాయుడుపల్లి, టీకే పాడు, పెరుమాళ్లపాడు గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి ఆయన బుధవారం మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈనెల 13న ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేయాలని కోరారు.

అల్లుడికి మద్దతుగా..



వెన్నవాడలో ప్రచారం చేస్తున్న విక్రమ్‌రెడ్డి కుటుంబసభ్యులు

ఆత్మకూరురూరల్ : వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డికి మద్దతుగా ఆయన మేనత్తలు, ఇతర కుటుంబసభ్యులు మండలంలోని వెన్నవాడలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో విక్రమ్‌రెడ్డి మేనత్తలు సునందమ్మ, రాధిక, వారి సోదరీణులు కృష్ణవేణి, శ్రీదేవి, జెడ్పీటీసీ ప్రసన్నలక్ష్మి, ఎంపీటీసీ ప్రమీల, సర్పంచ్ లక్ష్మమ్మ, స్థానిక నాయకులు పర్వతరెడ్డి బలరామిరెడ్డి, ప్రసాద్, ప్రసాద్, కోటంరెడ్డి సుబ్బారెడ్డి, రేవూరు విజయ నరసింహారెడ్డి, కంభంపాటి సుబ్బారావు పాల్గొన్నారు.

విక్రమ్‌రెడ్డిని గెలిపించండి



ప్రచారం చేస్తున్న శ్రీకీర్తి

చేజర్ల : రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని గెలిపించాలని దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సతీమణి శ్రీకీర్తి కోరారు. చేజర్ల మండలంలోని నాగులవెలటూరులో ఆమె బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత ఆదూరుపల్లిలో జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి నివాసంలో సమావేశం నిర్వహించారు. అనంతరం నాగులవెలటూరులో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. వైస్ ఎంపీపీ తిరుపతినాయుడు, పార్టీ నేతలు మురళీకృష్ణ యాదవ్, మహమ్మద్ రఫీ, ఓబయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పింఛన్ టెన్షన్‌తో వృద్ధురాలి మృతి

- బ్యాంకుల చుట్టూ తిరుగుతూ..

ఆత్మకూరు : గత ఐదు రోజులుగా పింఛన్ అందక బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఓ వృద్ధురాలి గుండె ఆగింది. ఆత్మకూరు సమీపంలోని టిడ్కో ఇంట్లో ఉంటున్న లక్ష్మమ్మ (68)కు ప్రతినెలా వలంటీర్ వచ్చి పింఛన్ ఇచ్చేవాడు. ఈనెల పింఛన్ బ్యాంక్ ఖాతాలో వేశారని చెప్పడంతో ఐదు రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతోంది. అక్కడ పింఛన్ జమ కాలేదని తెలుసుకుని తీవ్ర ఆవేదనకు గురైంది. ఇదే ఆందోళనతో ఆమె బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఆమె కుమార్తె తెలిపింది. విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్‌బేగం, భర్త సయ్యద్ జమీర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



సోమశిల : అనంతసాగరం మండలం లింగంగుంట వైఎస్సార్‌సీపీ నేతలు రాఘవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. అదేవిధంగా అనంతసాగరం టీడీపీ నేత బట్రెడ్డి బాలిరెడ్డి, వల్లూరు వెంకటరమణారెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమశిల వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో మరో 30 నాయీబ్రాహ్మణ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి లింగంగుంటలో తన ఎన్నికల ప్రచారం సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

విద్యుదాఘాతానికి రైతు మృతి

అనుమసముద్రంపేట: విద్యుత్ షాక్‌కు గురై ఓ రైతు మృతిచెందిన ఘటన ఏఎస్‌పేట మండలంలోని శ్రీకొలను గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్సై ప్రసాద్‌రెడ్డి బుధవారం వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన పోలిశెట్టి కామయ్య (50)కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కామయ్య పొలానికి నీరు పెట్టేందుకు చేను వద్దకు వెళ్లాడు. ట్రాన్స్‌ఫార్మర్‌లో ఎర్తింగ్ ఫీజు కాలిపోవడంతో వాటిని సరిచేసేందుకు కమ్ములపై ఎక్కి తగిలిస్తున్న క్రమంలో 11 కేవీ విద్యుత్ వైరు పొరపాటున తగిలి షాక్‌కు గురై పడిపోయాడు. చుట్టుపక్కల వారు చూసి ఆస్పత్రికి తరలించేలోపే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై ప్రసాద్‌రెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు.

ఆత్మకూరులో ఫ్యాన్ జోరు



గ్రామాల అభివృద్ధి, అన్నివర్గాలకు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే పట్టం కట్టేందుకు ఆత్మకూరు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. గ్రామ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ ఫలాలు ఇంటి వద్దకే అందడం, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా పోవడంతో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రభుత్వం స్పందించిన తీరు, స్థానిక నాయకులు అందించిన సహకారాన్ని ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్నారు. ఫలితంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ఫ్యాన్ జోరు కనిపిస్తోంది.

- పార్టీ ఏర్పడిన తరువాత మూడుసార్లు వైఎస్సార్‌సీపీదే విజయం
- ఫలించని టీడీపీ ప్రలోభాలు
- క్షేత్రస్థాయిలో జగనన్నకే ప్రజా మద్దతు

ఆత్మకూరు : ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ హయాంలో కరోనా కష్టకాలంలో ప్రభుత్వం స్పందించిన తీరు ఇప్పటికీ ప్రసంశనీయం. చేసేందుకు పనులు లేక, తిండి గింజలు లేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా పేదలను ఆదుకోవడం, ఇంటింటికీ రేషన్ బియ్యం ఇవ్వడంతో పాటు కందిపప్పు, గోధుమలు, చక్కెర అందజేసిన ఘనత జగనన్నకు దక్కుతుంది. దీనికితోడు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, వారి సహచరులు, మండల నాయకులు ఏ గ్రామానికి ఆ గ్రామంలో నిత్యావసర సరుకులు, కూరగాయలు అందజేసి ప్రజల మన్ననలు పొందారు. ప్రస్తుతం ప్రచారంతో బాకా కొట్టుకునే టీడీపీ అగ్ర నాయకులు, మండల స్థాయి నేతలు కరోనా కాలంలో ఎక్కడి వెళ్లారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వీటికి తోడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటూ కొన్ని గ్రామాల్లో దీనిపై టీడీపీ నాయకులను ప్రశ్నిస్తున్నారు.

ఆత్మకూరు నియోజకవర్గంలో గతంలో మేకపాటి గౌతమ్‌రెడ్డి కరోనా కాలంలో తీసుకున్న జాగ్రత్తలు, ప్రభుత్వాస్పత్రికి వ్యాక్సిన్ల సరఫరా, రెమ్‌డెసిమర్ ఇంజెక్షన్లను సరఫరా చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇలా కష్టకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కరోనా కాలాన్ని గట్టెక్కించిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మరవలేరు. ఆనంను నమ్మలేం 2009లో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అండదండలతో ఆత్మకూరు నుంచి ఎన్నికైన ఆనం రామనారాయణరెడ్డి అనంతరం మంత్రిగా వ్యవహరించారు. అప్పుడు వైఎస్సార్ హయాంలో జరిగిన అభివృద్ధిని ఆనం తన ఖాతాలో వేసుకు నేందుకు ప్రయత్నిస్తున్నా.. అది ఫలించడం లేదు. తరువాత 2014లో ఓటమి పాలైన ఆయన తిరిగి నియోజకవర్గం వైపు ఏడాదిన్నర వరకు చూసిన దాఖలాలు లేవు. టీడీపీలో చేరి 2015 అక్టోబర్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. తొలి రోజుల్లోనే టీడీపీ జన్మభూమి కమిటీలోని పలువురిని తొలగించి తన సొంత వ్యక్తులను ఏర్పాటు చేసుకోవడంతో అప్పట్లోనే అసమ్మతి నెలకొంది. అయితే మూడేళ్ల పాటు ఇన్‌చార్జిగా వ్యవహరించిన ఆయన రాష్ట్రంలో టీడీపీ పాలన ఉన్నా నియోజకవర్గ అభివృద్ధికి, హైలెవల్ కెనాల్ పనుల పట్ల ఎలాంటి శ్రద్ధ చూపలేదు. అనంతరం రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారుతున్న క్రమంలో 2018లో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులు, అండదండలతో వెంకటగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కేవలం మంత్రి పదవి ఇవ్వలేదన్న సాకుతో ప్రభుత్వంపై పలురకాల నిందలు వేసి పార్టీ మారారు. ఇలా అనతికాలంలోనే నాలుగు పార్టీలు మారిన ఆయనను ప్రజలు నమ్మడంలేదు. ఆత్మకూరులో సైతం పోటీ చేసేందుకు చివరి నిమిషం వరకు ఊగిసలాట కొనసాగి చివరికి పోటీకి తప్పదని ఎన్నికల బరిలో దిగారు.

ప్రలోభాలకు తెరలేపిన టీడీపీ

నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామ నాయకులు, కౌన్సిలర్లకు నజరానాలు అందజేసి ప్రలోభాలకు గురిచేసి వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి పలువురిని చేర్చుకున్నారు. గతంలో ఇలాంటి రాజకీయాలు ఎన్నడూ జరగలేదని, ఇలా ప్రలోభాలకు గురిచేసి సంతలో పశువుల్లా కొనుగోలు చేయడం సరికాదని, హుందా రాజకీయాలు చేయాలని పలువురు విశ్లేషకులు అంటున్నారు. అయితే నాయకులు గోడలు దాటినా ఆయా గ్రామాల్లో, పట్టణ పరిధిలోని వార్డుల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారు. ఇటీవల ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆయా గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా స్థానిక ప్రజానీకం నుంచి వచ్చిన స్పందన ద్వారా ప్రస్ఫుటితమైంది. కాగా ఇప్పటివరకు ఇళ్ల వద్దే అందుతున్న పింఛన్లను చంద్రబాబు నిలిపివేయించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు రెచ్చగొట్టాయి. టీడీపీ ఓటు వేసేది లేదని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. ఏది ఏమైనా ఆత్మకూరు నియోజకవర్గంలో గెలుపు గుర్రం వైఎస్సార్‌సీపీదేనని ప్రజలు చెబుతున్నారు.



వైఎస్సార్‌సీపీకే ఆదరణ

2022 ఉప ఎన్నికల్లో అనూహ్యంగా రాజకీయాల్లో వచ్చి తన అన్న మేకపాటి గౌతమ్‌రెడ్డి స్థానంలో ఎమ్మెల్యేగా 80 వేలకు పైగా ఓట్లతో ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అనతికాలంలో ప్రజలతో మమేకమయ్యారు. గడప గడపకు మన ప్రభుత్వం, విజయీభవ యాత్ర, రచ్చబండ, ఎన్నికల ప్రచారాలతో ఇప్పటికే నియోజకవర్గంలో రెండు సార్లకు పైగా ప్రతి గ్రామాన్ని సందర్శించిన విక్రమ్‌రెడ్డికి ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. దీంతో వైఎస్సార్‌సీపీకి ఆదరణ స్థిరంగా ఉంది. పార్టీ ఏర్పడిన తరువాత 14 ఏళ్లలో ఉప ఎన్నికతో కలుపుకుని మూడుమార్లు వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు నియోజకవర్గంలో ఘన విజయం సాధించింది. అదే క్రమంలో 42 ఏళ్ల టీడీపీ కేవలం రెండు సార్లు మాత్రమే విజయం సాధించిన చరిత్రను ప్రజలు మరువలేరు.

మంచి చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి

సోమశిల : రాష్ట్రంలోని ప్రజలందరికీ మంచి చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. అనంతసాగరం మండలం మంచాలపల్లి, కమ్మవారిపల్లి, పికెపాడు, సోమశిల గ్రామాల్లో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన విక్రమ్‌రెడ్డికి ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలలతో సత్కరిస్తూ ఆహ్వానించారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి మే 13న సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ప్రచార రథంపై నుంచి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ చంద్రబాబు 2014లో 600 హామీలు ఇచ్చి ఎన్నికల్లో విజయం సాధించారని, ఐదు సంవత్సరాల పాలనలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని తెలియజేశారు. ఎన్నికల సమయంలో పసుపు కుంకుమ పేరుతో మోసం చేయాలని చూస్తే ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. ప్రస్తుతం బాబుకు గెలుపుపై ఆశల్లేక పొత్తులు పెట్టుకుని వస్తున్నారని, అయితే వారికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తొమ్మిదేళ్లు ఆత్మకూరును పాలించిన ఆనం నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తక్కువ సమయంలోనే 80 వేల ఎకరాల భూ సమస్యలను పరిష్కరించి రైతులకు మేలు చేసినట్లు వివరించారు. ప్రతి గ్రామానికి మేనిఫెస్టో సిద్ధం చేశామని, ప్రజలు కోరిన విధంగా మినీ షెల్టర్, సిమెంటు రోడ్లు, మౌలిక సదుపాయాలు, శ్మశాన అభివృద్ధి తదితర పనులను గుర్తించామని, వాటిని పూర్తి చేసేందుకు ప్రజలు మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, సీనియర్ నేత ఉరిబిండి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, శాప్ డైరెక్టర్ కె.నరసింహులు, ఎంపీటీసీ రాధమ్మ, దశరథరామిరెడ్డి, కోసూరు అంజయ్య, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, కొమ్మూరు మంజూన్, బండి వెంకటేష్, ఎద్దల శ్రీనివాసులురెడ్డి, దేవిరెడ్డి మాధవరెడ్డి, పెయ్యల తిరుపాల్ యాదవ్, దేవిరెడ్డి రాజారెడ్డి, పోట్రెడ్డి కృష్ణారెడ్డి, ఈశ్వరయ్య, బట్రెడ్డి, పోలిరెడ్డి, ఎం.మస్తాన్, వెంకటరమణ, ఈశ్వరయ్య, సిద్దన పెంచలరెడ్డి, చింతంరెడ్డి రామిరెడ్డి, రమణారెడ్డి, మహబూబ్ బాషా, బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, సడ్డా రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి

తల్లీకుమారుడి మృతి

సంగం : మండలంలోని దువ్వూరులో ఓ ఇంట్లో తల్లి, కుమారుడు రెండు రోజుల క్రితం మృతిచెందగా ఆలస్యంగా బుధవారం వెలుగుచూసింది. స్థానికులు వివరాల మేరకు.. దువ్వూరుకు చెందిన రమణమ్మ (80), ఆమె కుమారుడు శ్రీనివాసులురెడ్డి (60) ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. శ్రీనివాసులు అవివాహితుడు కావడంతో తల్లి వద్దనే ఉంటున్నాడు. కాగా రమణమ్మ పక్షవాతంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి నుంచి వారు ఇంటి నుంచి బయటకు రాకపోవడంతో స్థానికులు మంగళవారం రాత్రి ఇంటి తలుపు చూసి చూడగా మృతిచెంది ఉన్నారు. దీంతో దూరప్రాంతాల్లో ఉన్న రమణమ్మ కుమార్తెకు సమాచారం ఇచ్చి బుధవారం ఇరువురిని ఖననం చేశారు. పక్షవాతంతో బాధపడుతున్న రమణమ్మ, ఆమె కుమారుడు శ్రీనివాసులురెడ్డి ఒకేసారి వడదెబ్బతో మృతిచెంది ఉంటారని స్థానికులు చెబుతున్నారు.

సంక్షేమ పాలనను కొనసాగిద్దాం



ఆత్మకూరు : ఆరో వార్డులో ప్రచారం చేస్తున్న పార్టీ నేతలు



ఆత్మకూరు : పదో వార్డులో ప్రచారం చేస్తున్న వైస్ చైర్మన్



ఆత్మకూరురూరల్ : అప్పారావుపాళెం పడమటికాలనీలో..

ఆత్మకూరు : రాష్ట్రంలో సంక్షేమ పాలనను కొనసాగిద్దామని, ప్రజలు వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బుధవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 6, 10 వార్డుల్లో ఆయా కౌన్సిలర్లు నోటి విజయజ్యోతి, తుమ్మల త్రివేణి నేతృత్వంలో సాగిన ప్రచారంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. గత రెండు నెలలుగా చంద్రబాబు అండ్ కో పింఛన్ల కోసం పేదలను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని పలువురు లబ్ధిదారులకు అర్థమయ్యేలా వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని, ఈ విషయం గుర్తెరిగి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్ కుమార్, వైఎస్సార్‌సీపీ నేతలు బొమ్మిరెడ్డి తారక్ నాథ్‌రెడ్డి, ఉల్సా పెంచలయ్య, పూనూరు రమేష్ రెడ్డి, వేణు, అశోక్, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, చిన్ని సుధీర్, రాజా సత్యం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలో..

ఆత్మకూరు : మున్సిపల్ పరిధిలోని 7, 18 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటి ప్రచారం చేశారు. 18వ వార్డు వందూరుగుంట, జమ్మిపాళెం తదితర గిరిజనకాలనీలో గిరిజన మహిళలే ప్రచారం చేయడం విశేషం. స్థానిక గిరిజన మహిళ గోవిందమ్మ, స్థానిక నేత టి.ప్రకాష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, చిన్న గోవిందమ్మ పాల్గొన్నారు. ఏడో వార్డు పరిధిలో కౌన్సిలర్ నౌషాద్‌బేగం, సయ్యద్ జమీర్ ఆధ్వర్యంలో తూర్పువీధి, మసీదు వీధి, రైస్‌మిల్లు సెంటర్లలో ప్రచారం నిర్వహించారు.

ఘన విజయమే లక్ష్యం

ఆత్మకూరురూరల్ : నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఘన విజయమే లక్ష్యమని ప్రవాస భారతీయుడు కొల్లి అఖిల్‌నాయుడు అన్నారు. మండలంలోని బొటికర్లపాడులో ఆయన బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగించాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నేతలు దాడి శ్రీనివాసులునాయుడు, కొల్లి దొరస్వామినాయుడు, ఏలూరి శ్రీహరినాయుడు, నాయబ్, అప్పన్న పాల్గొన్నారు.

జగన్ను సీఎం చేసేందుకు సిద్ధం

ఆత్మకూరురూరల్ : సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రెండోసారి గెలిపించుకునేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నామంటూ మండలంలోని అప్పారావుపాళెం పడమటి కాలనీవాసులు ముక్తకంఠంతో తెలిపారు. వైఎస్సార్‌సీపీకి మద్దతుగా బుధవారం కాలనీ వాసులు స్వచ్ఛందంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

చేజర్ల : మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పలువురు నాయకులు కోరారు. మండలంలోని పెళ్లేరు పంచాయతీ ఎస్సీ కాలనీలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి ఎర్రగుంట పెంచలయ్య, పార్టీ నాయకులు తమ్మినేని లక్ష్మీనాయుడు, వసంత, పెంచలరావు, నరసయ్య, ప్రసాద్, రసీద్, సురేష్, ప్రసాద్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో..

సంగం : సంగంలోని సాయినగర్, సంగం ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి సతీమణి విజయమ్మ, కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయమ్మ ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు వేణు, రాజేష్, అనిల్, క్లస్టర్ ఇన్‌చార్జిలు భాస్కర్, ఆంజనేయులు, కుమార్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ పాల్గొన్నారు.



ఆత్మకూరు : వందూరుగుంట గిరిజనకాలనీలో..



ఆత్మకూరు రూరల్ : బొటికర్లపాడులో..



సంగం మండల కేంద్రంలో..



చేజర్ల : పెళ్లేరు ఎస్సీ కాలనీలో..